తెలంగాణ ప్రభుత్వము

దేవాదాయ ధర్మాదాయ శాఖ,

దేవాలయ ధూపదీప నైవేధ్య పథకము

ప్రకటన నెం. ఎఫ్3/4026/2022-5, తేదిః 26-03-2022.

ధూపదీప నైవేధ్య పథకమును అర్హత కలిగిన దేవాలయాలకు వర్తింపచేయుటకు నిర్ణయించడమైనది. ఈ పథకము ద్వారా ఎన్నిక చేయబడిన ఆలయములకు నెలకు రూ.2,000/- ధూపదీప నైవేద్యము కొరకు మరియు రూ.4,000/- అర్చకుని గౌరవ భృతి క్రింద చెల్లించబడును.

ప్రభుత్వము వారు జి.వో.యం.యస్.నెం.248, రెవెన్యూ (ఎండోమెంట్-1) శాఖ, తేదిః 08.11.2017 ద్వార జారి చేసిన ఈ క్రింది మార్గదర్శక సూత్రాలకు అనుగుణముగా ఉన్న దేవాలయముల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ఆలయము ఖచ్చితముగా దేవాదాయ చట్టం, 30/1987 క్రింద ప్రచురించబడి లేదా రిజిష్టరు కాబడి ఉండవలెను.

2. ఆలయము కనీసం 15 సం॥ల క్రితం నిర్మించబడి ఉండవలెను మరియు ఆలయములలో అర్చకస్వామి ద్వార నిత్యపూజలు జరుగుచుండవలెను మరియు నిత్యం భక్తులు సందర్శించవలెను.

3. పురాతన దేవాలయాలకు ప్రాధాన్యత.

4. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న ఆలయాలకు మాత్రమే వర్తిస్తుంది.

5. ఆలయము ఎటువంటి ఆస్తులు మరియు ఏ ఇతర ఆదాయములు కలిగియుండరాదు.

అ. కాని 2 ఎకరములు తరి లేక 5-00 ఎకరములు మెట్ట లోపు భూమి కలిగి ఉండి అట్టివాటి పై సంవత్సర ఆదాయము రూ.50,000/-లకు మించని ఆలయములను కూడ పరిగణలోకి తీసుకొనబడును.

ఆ ఈ పథకము సంవత్సరములో ఒక్కసారి లేదా రెండు సార్లు జాతరలు, పూజలు జరుగు గ్రామ దేవత ఆలయాలకు వర్తించదు.

6. ఈ పథకము గిరిజన గ్రామాలు/ ప్రాంతాలలో పూజరుల ద్వారా నిత్య పూజలు జరుగుచున్న ఆలయాలను కూడ పరిగణలోకి తీసుకొబడును. కాని అట్టి ఆలయము దేవాధాయ చట్టం 30/87 క్రింద ప్రచురించబడి లేదా రిజిష్టరు కాబడి ఉండవలెను.

ఆలయాలలో నిత్య పూజ విధులు నిర్వహించుచున్న అర్చకులు కాని, లేదా దేవాలయములో నిత్య పూజలు చేయుచున్న ఇతర వ్య క్తి గాని, అవసరమైన దృవీకరణలతో క్రింద చూపిన నమునా దరఖాస్తులో **తేది: 27.4.2022** లోపు సంబందిత జిల్లా దేవాదాయ ధర్మదాయ శాఖ సహాయ కమీషనరు వారి కార్యాలయములో దరఖాస్తు చేసుకోనవచ్చును

దరఖాస్తులను, ప్రభుత్వముచే నియమించబడిన జిల్లా స్థాయి కమిటి పరిశీలించి, గ్రామాలు సందర్శించి ఆలయాలను తనిఖీ చేసిన పిదప ఎంపిక చేయుదురు. అర్హత కలిగిన దేవాలయాలకు మాత్రమే దరఖాస్తులు సమర్పించవలెను.

సం/- వి. అనిల్ కుమార్

కమీషనర్